సంక్షేమం, అభివృద్ధికి చిరునామా సీఎం జగన్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు
- జంగారెడ్డిగూడెంలో పలు వార్డుల్లో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు

జంగారెడ్డిగూడెం: సంక్షేమం, అభివృద్ధికి చిరునామా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక 28, 29 వార్డుల్లో కౌన్సిలర్‌లు మానవత మూర్తి, లావణ్యల ఆధ్వర్యంలో, 18వ వార్డులో వాసా రామకృష్ణ నివాసం వద్ద, 19వ వార్డులో కౌన్సిలర్‌లు ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో, 23వ వార్డులో కౌన్సిలర్ ఎల్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జి.వంశీకుమార్ ఇంటి వద్ద, 22వ వార్డులో కౌన్సిలర్ టీవీఏ మురళి, రాపోలు భావనరుషి ఆధ్వర్యంలో కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులతో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అలాగే స్థానిక బిలాల్ మసీదు అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు అధ్యక్షత వహించగా, కంభం విజయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. తాను స్థానికుడినని, తాను ప్రభుత్వ అధికారిగా ఈ ప్రాంతంలో పనిచేశానని, చింతలపూడి నియోజకవర్గానికి సంబంధించి అవగాహన ఉందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జగన్‌కే ప్రజల మద్దతు

ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కూటములు పెట్టుకున్నా జగన్ ఒంటరిగానే పోటీ చేస్తారని, ప్రజల మద్దతు ఆయనకు ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

ఆర్యవైశ్యులు, వర్తకులకు అండగా ఉంటాం

ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులకు అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు హామీ ఇచ్చారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో ఉన్న రెండు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంఘాలు ఏకతాటిపైకి రావడం అభినందనీయం అన్నారు. మరో ముఖ్య అతిథి జెట్టి గురునాధరావు మాట్లాడుతూ వ్యాపారస్తులకు అండగా ఉంటానన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా కంభం విజయరాజును, తనను కలిసి వివరాలు చెబితే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్ చౌదరి, సీనియర్ నాయకులు జెట్టి గురునాధరావు, జెడ్పీటీసీ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి శ్రీను, పొన్నాల అనిత, కౌన్సిలర్‌లు, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, ఛాంబర్ ప్రతినిధులు వందనపు వెంకటేశ్వరరావు, ఫణికుమార్, పీపీఎస్ చంద్రరావు, చోడు ఫణి చంద్రశేఖర్, దాకారపు కృష్ణ, దారా రవి తదితరులు పాల్గొన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కంభం విజయరాజును, జెట్టి గురునాధరావును, మండవల్లి సోంబాబును, పొన్నాల అనితను దుశ్శాలువా పూలమాలలతో సన్మానించారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన బీవీఎస్ రెడ్డి

లింగపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా కావలిలో జరుగుతున్న సిద్ధం బస్సు యాత్రలో స్టే పాయింటు వద్ద లింగపాలెం గ్రామానికి చెందిన చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు భీమిరెడ్డి వెంకటసూరారెడ్డి (బీవీఎస్ రెడ్డి) ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. పార్టీ శ్రేణులంతా వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, చింతలపూడి ఎమ్మెల్యేగా కంభం విజయరాజును గెలిపించాలని సీఎం వైఎస్ జగన్ సూచించినట్లు బీవీఎస్ రెడ్డి తెలిపారు.

చర్చి నిర్మాణానికి విరాళం



చర్చి నిర్మాణానికి విరాళం అందజేసిన బీవీఎస్ రెడ్డి

లింగపాలెం: లింగపాలెం మండలం పుప్పాలవారిగూడెంలో నిర్మిస్తున్న ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం నిర్మాణానికి మైత్రి డెవలపర్స్ అధినేత, వైఎస్సార్‌సీపీ నాయకులు బీవీఎస్ రెడ్డి రూ.30 వేలు విరాళాన్ని అందజేశారు. లింగపాలెంలో ఈ విరాళాన్ని చర్చి నిర్మాణ నిర్వాహక కమిటీ మహిళలకు బీవీఎస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబా, వైఎస్సార్‌సీపీ మండల ముఖ్య నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతారావు, పార్టీ నాయకులు తగరం జయరాజు, భీమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రెడ్డి బాబ్జి, తాతిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దాన ధర్మాల పండగ రంజాన్



పేదలకు నిత్యావసరాలు అందజేస్తున్న ముస్లింలు

జంగారెడ్డిగూడెం: పేదల ఆకలి దప్పికల బాధ ఎలా ఉంటుందో రంజాన్ ఉపవాసలు ఉంటున్న ముస్లింలు అందరికీ తెలుసని అందుకే ఈ నెలంతా దానాలు చేస్తారని రాష్ట్ర జమాతే ఇస్లామి హింద్ మిల్లీ మసాయిల్, రాష్ట్ర కార్యదర్శి ఎండీ నయీముల్లాహ్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో కొత్తగా నిర్మించిన మస్జీద్ అసదుల్లాహ్ – జమా ఇస్లామిక్ సెంటర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ సంస్థ తరఫున 80 మంది నిరుపేదలకు కిరాణా సరుకులను పంపిణీ చేశారు. పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

బీరుసీసాతో వ్యక్తిపై దాడి

జంగారెడ్డిగూడెం: బీరుసీసాతో ఒక వ్యక్తిపై దాడి జరిగిన ఘటన జంగారెడ్డిగూడెంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై జ్యోతిబాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జంగారెడ్డిగూడెంకు చెందిన బుద్దుల రమేష్ స్థానికంగా ఉన్న కోత మిషన్‌లో పనిచేస్తున్నాడు. రమేష్ తోడల్లుడు గుండి శ్రీను కుటుంబంతో కలిసి ఈ నెల 6న రమేష్ ఇంటి ఇచ్చారు. ఈ క్రమంలో రమేష్, శ్రీను స్థానికంగా ఉన్న రెస్టారెంట్‌కు మద్యం సేవించేందుకు వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పట్టణానికి చెందిన ముక్కు శ్రీనుతో వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో ముక్కు శ్రీను బీరుసీసాతో దాడి చేయడంతో తాను గాయపడ్డానని రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొండరెడ్డి గిరిజనుడికి శస్త్రచికిత్స

పోలవరం రూరల్: ఏళ్ల తరబడి కణితితో బాధపడుతున్న కొండరెడ్డి గిరిజనుడికి కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన ఉమర్ అలీషా ట్రస్ట్ శస్త్రచికిత్స చేయించింది. ట్రస్ట్ కన్వీనర్ కట్టా లక్ష్మి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పోలవరం మండలం గడ్డపల్లి పంచాయతీ ధారవాడ గ్రామంలో మార్చి 17న ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో కచ్చల రామిరెడ్డి అనే వృద్ధుడు ఐదేళ్లకు పైగా మోకాలు వద్ద ఏర్పడిన కణితితో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. సొంత ఖర్చులతో రాజమండ్రి తీసుకువెళ్లి శస్త్రచికిత్స చేసి ఆదివారం కణితి తొలగించి అతనికి ఉపశమనం కలిగించినట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ద్వారకాతిరుమల: మండలంలోని జి.కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి రామసింగవరం వరకూ కొత్త 11 కేవీ విద్యుత్ ఫీడర్‌ను వేస్తున్నట్టు ఆ శాఖ ఏఈఈ నరసింహస్వామి తెలిపారు. దీని కారణంగా సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రామసింగవరం, కొత్తగూడెం గ్రామాలకు, అలాగే జి.కొత్తపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఫీడర్‌కు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

నేత్రపర్వం.. సువర్చలా హనుమద్ కల్యాణం



సువర్చలా హనుమద్ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: ఆంజనేయస్వామి జన్మనక్షత్రం పూర్వాభాద్ర పురస్కరించుకుని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో ఆదివారం సువర్చలా హనుమద్ కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ జరిపిన స్వామివారి కల్యాణాన్ని భక్తులు అధిక సంఖ్యలో వీక్షించి తరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



కొయ్యలగూడెం మండలం ధర్మారావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ సభ్యులు

కొయ్యలగూడెం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం అని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి రుణం తీర్చుకునేందుకు ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిడిపి రవి పేర్కొన్నారు. సరిపల్లి పంచాయతీ ధర్మారావు పేట గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ సెల్ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చిడిపి రవి మాట్లాడుతూ పదిహేను రోజులుగా మండల వ్యాప్తంగా యాభై మందికి పైగా ఎస్సీ సెల్ సభ్యులు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరచడంతో పాటు ప్రజల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం ఫలితాలు ఇప్పుడు పార్టీకి అనుకూలంగా మారాయన్నారు. ఆ సమయంలో తెలుసుకున్న సమస్యలను పరిష్కరించడం వల్ల ప్రజల వద్దకు వెళ్లి ధైర్యంగా ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వినియోగించాల్సిందిగా కోరగలుగుతున్నాం అన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పర్యవేక్షణలో ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ఉక్కు మహిళగా ప్రచారంలో దూసుకుపోతున్నారని ఆమెకు అన్ని విధాలా ఎస్సీ సెల్ అండదండలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేటి చంద్రం, ఏలేటి భాస్కర్, చిడిపి రమణ, చిడిపి వెంకటరమణ, ఊసల రాజేష్, తమ్మిర్ని బ్రహ్మయ్య, జొన్నకూటి పట్టియ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి



ఆళ్ల నానిని కలిసిన కామవరపుకోట నేతలు

కామవరపుకోట: ఏలూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నానిని పార్టీ కామవరపుకోట నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యేగా కంభం విజయరాజును, ఏలూరు ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఆళ్ళ నాని సూచించినట్లు కామవరపుకోట నేతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ సభ్యుడు గుర్రాల రవికుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ వెర్రి శ్రీను, మండల కన్వీనర్ నానాది సాగర్ తదితరులు ఆళ్ల నానిని కలిసిన వారిలో ఉన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసిన రాజువేగేశ్న ఫౌండేషన్ సభ్యులు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో రాజు వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక రాజు వేగేశ్న ఫౌండేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మంజూరు చేసిన రూ.1.56 లక్షలను అందజేసినట్లు అప్‌లాండ్ క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పెన్మెత్స రంగరాజు తెలిపారు. మొత్తం 22 మంది విద్యార్థులకు విజిటెక్స్ లిమిటెడ్ సీఈవో కలిదిండి జానకిరామరాజు, కనుమూరి అబ్బాయిరాజు చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో యూకేఎస్ఎస్ సెక్రటరీ నంబూరి రామచంద్రరాజు, గొట్టుముక్కల భాస్కరరావు, గోరంట్ల విజయరామరాజు, దండు ధనరాజు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

టి.నరసాపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో బొర్రంపాలెంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బొమ్మగాని బాలకృష్ణ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కలపర్తి విజయ్, నల్లమిల్లి శ్రీను, చల్లా వెంకట్రావు, చిల్లర ప్రకాష్, పల్లా రమేష్, రామకృష్ణ, వీర రాఘవులు, భాగ్యరాజు గణపతి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అర్చకునికి సత్కారం



అర్చకులు శివానందచార్యులను సత్కరిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి శివానంద ఆచార్యుల అర్చకత్వంతో పలు ఆలయాలు హైందవ ధర్మ పరిరక్షణతో ప్రడవిల్లుతున్నాయని కొయ్యలగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు, కనకదుర్గమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ మంతెన సోమరాజు ఆదివారం పేర్కొన్నారు. మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఆనందశివాచార్యులను సోమరాజు, ఉమాదేవి దంపతులు ఘనంగా సత్కరించారు. కన్నాపురం రోడ్డులోని శ్రీచక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయ పునః నిర్మాణం, పలు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపనతో పాటుగా నరసన్నపాలెం కనకదుర్గమ్మ, అంకాలగూడెం శివాలయం, బయ్యనగూడెం కనకదుర్గమ్మ, జంగారెడ్డిగూడెం శ్వేతార్క గణపతి, శ్రీ చాముండేశ్వరి దేవి, కాలభైరవ ఆలయాల అభివృద్ధి, అర్చకత్వంలో శివానంద ఆచార్యులు ప్రత్యేక కృషి చేశారన్నారు. అదేవిధంగా పీఠాన్ని నెలకొల్పి (స్మార్తం) అర్చకత్వ శిక్షణలో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు శివానంద ఆచార్యులు అనుగ్రహభాషణ చేశారు.

వ్యాపారులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు నాగు డిమాండ్



యిమ్మడి నాగు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు

ద్వారకాతిరుమల: కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారంటూ ఆర్యవైశ్యులను కించపరిచేలా రావులపాలెం బహిరంగ సభలో వర్తక వ్యాపారులపై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు, స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండప ట్రస్టు అన్నదాన సదనం ఇన్‌చార్జి యిమ్మడి నాగేశ్వరరావు(నాగు) ఆదివారం ఖండించారు. చంద్రబాబు వ్యాఖ్యల కారణంగా ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతూ ఎవరైనా పట్టుబడ్డారా అని ఆయన ప్రశ్నించారు. బాబు ఉద్దేశపూర్వకంగానే విమర్శలు చేశారని ఆయన ధ్వజమెత్తారు. కిరాణా వ్యాపారులను గంజాయి అమ్మకందారులుగా చిత్రీకరిస్తున్న చంద్రబాబు దుర్మార్గుడని, సీఎం పదవి దక్కుతుందో లేదోనన్న భయంతో చంద్రబాబు నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఇటీవల టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటా? అంటూ హేళనగా మాట్లాడిన బాబు, తాజాగా ఆర్యవైశ్యులపై వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ధనికులు, తమ కులం వారు మాత్రమే గొప్పవారని చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, అది సరికాదన్నారు. వెంటనే చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, కిరాణా వ్యాపారులకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే తమ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పేందుకు ఆర్యవైశ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలం కామవరం సమీపంలోని అటవీప్రాంతంలో కొలువై పూజలందుకుంటున్న గుబ్బల మంగమ్మతల్లిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మర్లగూడెం అటవీప్రాంతంలో కొలువై ఉన్న పాటిమ్మ తల్లి, దుర్గమ్మ తల్లిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతేశ్వరస్వామి, ముత్యాలమ్మకు అభిషేకాలు



ముత్యాలమ్మ తల్లి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహిస్తున్న మహిళలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ వార్షిక వేడుకలు ఆదివారం నాలుగవ రోజు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యంలో 12 పుష్కర నదీ జలాలతో శ్రీఅనంతేశ్వరస్వామి సహిత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు మిర్తిపాటి విశ్వనాథ్ శ్రీనివాస్, ఆర్యవైశ్య అర్చకులు బొడ్డు సత్యనారాయణ గుప్తా అమ్మవారికి విశేష పూజలు జరిపారు. బవిరిశెట్టి మురళి మాట్లాడుతూ వాగ్వాల పుల్లారావు సారథ్యంలోని ఉత్సవ కమిటీ తోడ్పాటుతో నిర్వహిస్తున్న చతుర్థ వార్షిక ఉత్సవాలు భక్తులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. అనంతరం వసంతోత్సవం జరుగగా 108 దంపతులచే శివపార్వతుల శాంతి కల్యాణం నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త ధనకుమార్ శివపార్వతుల అవతార ఆవిర్భావ అంశాలను వివరించారు. ఎదుర్కోలు సన్నాహం, విశేష పుష్పార్చన, శ్రీరుద్ర హోమం నిర్వహించారు.

చిన్నారులచే సామూహిక సరస్వతీ పూజ



నూకాలమ్మ ఆలయంలో సామూహిక సరస్వతీ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారి ఉగాది వార్షిక జాతర మూడవ రోజు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం చిన్నారులచే అర్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ సామూహిక సరస్వతి పూజ చేయించారు. పూజలో పాల్గొన్న చిన్నారులకు పుస్తకం, కలంతో పాటు పూజాసామగ్రి ఆలయ కమిటీ అందించించినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు. సాయంత్రం అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. అభినయ కూచిపూడి నాట్య అకాడమీ వ్యవస్థాపకురాలు శీలా రూపాదేవి శిష్యబృందంచే కూచిపూడి, భరతనాట్యంతో కూడిన నృత్యార్చన ఆలయ ముఖమండపంపై జరిగింది. కాగా ఉగాది ఉత్సవాల నిర్వహణకు జెట్టి గురునాధరావు, శైలజ దంపతులు రూ.5,116, వంగా రాము, శివ సుమతి కుటుంబ సభ్యులు రూ.10,116, డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు, మాధవి దంపతులు రూ.10,116 విరాళాలు సమర్పించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఘనంగా ముత్యాలమ్మ జాతర



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కుక్కునూరు: స్థానిక సంజయ్‌నగర్ కాలనీలో ముత్యాలమ్మ తల్లి జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని మేళ తాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది ఉగాది పండుగకు ముందు వచ్చే ఆదివారం ముత్యాలమ్మ జాతరను నిర్వహించం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వనమా వీరభద్రం, పరిటాల వెంకన్న, పరిటాల సతీష్, మల్లెల చంటినాయుడు, కర్నాటి కామేశ్వరావు, కిట్టం వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి వనిత పరామర్శ




సుజాతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న మంత్రి తానేటి వనిత, తదితరులు

ద్వారకాతిరుమల: మండలంలోని సీహెచ్ పోతేపల్లిలో వైఎస్సార్ సీపీ నేత, మాజీ సర్పంచ్ చెలికాని శ్రీనివాస చెన్నారావు కుటుంబాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత ఆదివారం పరామర్శించారు. శ్రీనివాస చెన్నారావు తల్లి సుజాతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి వనిత శ్రీనివాస చెన్నారావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సుజాతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మంత్రి వెంట రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ప్రతాపనేని వాసు, చెలికాని సంజయ్, కారుమంచి రమేష్, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, బొండాడ వెంకన్నబాబు, దొప్పసాని రాంబాబు, దాసరి రాంబాబు తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడిగా చేకూరి నవీన్

కుక్కునూరు: వైఎస్సార్ సీపీ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడిగా చిరవెల్లి గ్రామానికి చెందిన చేకూరి నవీన్‌వర్మను నియమించినట్లు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఆయా సభ్యులు వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీని విజయపథంలో నడిపించే దిశగా కృషిచేయాలని బాలరాజు కోరారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



బెస్తగూడెంలో కవాతు నిర్వహిస్తున్న ఐటీడీఏ పీఓ సూర్యతేజ, పోలీస్ బలగాలు

కుక్కునూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఎటువంటి భయం, పక్షపాతం లేకుండా వినియోగించుకోవాలని ఐటీడీఏ పీఓ సూర్యతేజ, సీఐ శ్రీనివాసరావు సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం రెవెన్యూ, పోలీస్ అధికారులు సాయుధ బలగాలతో కలిసి మండలంలోని బెస్తగూడెం, గొమ్ముగూడెం, దాచారం, అర్వాయిపల్లి, నెమలిపేట తదితర గ్రామాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలను అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణం చేయాల్సి వస్తే అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను చూపించాలని, లేనిపక్షంలో నగదును పోలీస్ అధికారులు సీజ్ చేస్తారని పీవో తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో ఆటంకాలు సృష్టించరాదని, ఫలానా పార్టీకి ఓటు వేయమని బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం వంటివి చేస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజాశాంతికి భంగం కలిగించేలా ప్రవర్తించినా, దొంగ ఓట్లు వేయడం వంటి పనులు చేసినా వారిపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అచ్యుతా కుమారి, ఎస్సై రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నంది వాహనంపై ఊరేగిన శివయ్య



క్షేత్ర పురవీధుల్లో ఊరేగుతున్న శివయ్య

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆదివారం రాత్రి నంది వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం ఆలయంలో అర్చకులు, పండితులు శివదేవునికి ఏకాదశ రుద్రాభిషేకాన్ని నేత్రపర్వంగా జరిపారు. ముందుగా దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని సుగంధభరిత పుష్పమాలికలు, మామిడి తోరణాలు, అరటి బోదెలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ గర్భాలయంలో కొలువైన శివదేవునికి ఈ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. రాత్రి గంగా, పార్వతీ సమేత శివదేవుని గ్రామోత్సవాన్ని నంది వాహనంపై క్షేత్ర పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిపారు. ప్రతి ఇంటి ముంగిట భక్తులు స్వామి, అమ్మవార్లకు నీరాజనాలు సమర్పించారు.